ప్రజాశక్తి

శనివారం 8 మార్చి, 2025 8 పేజీలు

శ్రీకాకుళం

మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలోని బిసి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గల బిసి, కాపు, అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు.

మిస్సింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి

ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అపరిష్కృతంగా ఉన్న అదృశ్య కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులో పురోగతి సాధించాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నుంచి జూమ్ కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా

(మిగతా...2)



సర్వే గుట్టు ఎవరికెరుక?

- నిరుపేదల గుర్తింపు కోసం నేటి నుంచి ఇళ్లకు సచివాలయ సిబ్బంది
- సామాజిక, ఆర్థిక అంశాలపై వివరాలు సేకరణ
- నేటి నుంచి 18 వరకు పి4 సర్వే
- 21 నుంచి 24 నిర్వహించనున్న గ్రామసభలో వివరాలు వెల్లడి

ప్రపంచ బ్యాంకు షరత్తులతో ప్రయివేటీకరణ విధానాలను నిత్యం జపం చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు మరో అడుగు ముందుకేశారు. గతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) విధానాలను చాలా జోరుగా అమలు చేయడం చూశాం. ఇప్పుడు దానికి మరో పి (పీపుల్) చేర్చి పి4 విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పబ్లిక్ ప్రయివేట్ పీపుల్ పార్టనర్ షిప్ (పి4) విధానాన్ని జపిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది ఉగాది నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా శనివారం నుంచి ఈ నెల 18 వరకు జిల్లా వ్యాప్తంగా పి 4పై సర్వే చేపట్టనున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి సర్వేలో గుర్తించిన నిరుపేదల వివరాలను వెల్లడించనున్నారు.

(వార్త...2)

రైస్‌మిల్లు కార్మికులకు వేతన ఒప్పందం

ప్రజాశక్తి- పలాస

వేతన ఒప్పందం కుదరకపోవడంతో మందస మండల రైస్‌మిల్లు కార్మికులు 25 రోజులుగా సమ్మె చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక టిడిపి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా రైస్‌మిలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, మందస రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు, సిటియు అధ్యక్షుడు ఎన్.గణపతి, జిల్లా కార్యదర్శి తేజేశ్వరరావు, టిడిపి సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి కార్మికుల రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేతన ఒప్పందం కుదుర్చుకొని సమ్మెకు ముగింపు పలికారు.

(మిగతా...2)

కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రద్దుచేయాలి

18, 19న చైతన్య పాదయాత్రలు : వామపక్షాలు

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నేత వంకల మాధవరావు, సిపిఎం జిల్లా నాయకులు కొనారి మోహనరావు డిమాండ్ చేశారు. ఈ నెల 18, 19 తేదీల్లో గ్రామాల్లో ప్రజా చైతన్య పాదయాత్రలు నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పలాసలో టికెఆర్ కళ్యాణ మండపంలో కార్గో ఎయిర్‌పోర్టు పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ప్రజలను నిరాశ్రయులు చేయడం అభివృద్ధి ఎలా అవుతుందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్

నినాదాలు చేస్తున్న వామపక్ష నాయకులు

(మిగతా...2)

సర్వే గుట్టు ఎవరికెరుక?

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో మొత్తం 930 గ్రామ వార్డు సచివాలయాలు ఉన్నాయి. గ్రామాల్లో 835 సచివాలయాలు ఉండగా అర్బన్ ప్రాంతాల్లో 95 సచివాయాలు ఉన్నాయి. పి-4 సర్వేలో భాగంగా జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించనున్నారు. గ్రామ వార్డు సచివాలయ శాఖ ద్వారా ఏయే కుటుంబాల వివరాలు సేకరించాలో ఇప్పటికే సచివాలయ సిబ్బందికి సమాచారం అందించారు. సర్వే ప్రక్రియపై ఇప్పటికే వారికి శిక్షణ కూడా ఇచ్చారు ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో వివరాలను నమోదు చేయనున్నారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక అంశాలను యాప్‌లో పొందుపరచనున్నారు. సర్వే ద్వారా సంక్షేమ పథకాలు పోతాయనే భయంతో వివరాలు దాచి పెడితే సర్వే సిబ్బంది తాము స్వయంగా చూసి పరిశీలించిన అంశాలను అందులో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. సర్వే సందర్భంగా ఇంట్లో టివి లేదని చెప్తే సిబ్బందికి దాని శబ్దం వినిపిస్తే ఉందని నమోదు చేయనున్నారు. తమ ఇంటికి కరెంట్ కనెక్షన్ లేదని చెప్తే ఇంట్లో ఫ్యాన్ తిరుగుతుంటే ఆ సౌకర్యం ఉందని నమోదు చేయాలని సూచించింది.

పింఛను పొందున్న వృద్ధులూ సంపాదన పరులేనట

సర్వే కోసం 27 రకాల ప్రశ్నావళిని రూపొందించారు. ఇంట్లో వారి పేర్లు, ఆధార్ నంబర్ల కోసం గతంలో చేపట్టిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ డేటాను ఉపయోగించుకోన్నారు. సర్వేకు సమ్మతి తెలిపిన తర్వాత ప్రశ్నలను అడగనున్నారు. ఇంట్లో పెద్ద ఫోన్ ఉంటే నంబరు నమోదు చేసి ఓటిపి వెరిఫికేషన్ చేయనున్నారు. కుటుంబంలో సంపాదిస్తున్న వారి జాబితాలో పింఛను పొందుతున్న వృద్ధులనూ చేర్చడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. వారితో పాటు వ్యవసాయ భూమి ఉన్నవారు, వ్యవసాయ కూలీలు, అద్దె ఆదాయం పొందుతున్న వారూ ఉన్నారు. పసుపు రంగు నంబరు ప్లేటు ఉన్న నాలుగు చక్రాల వాహనాన్ని వాణిజ్య వాహనంగా, ఇంట్లో వ్యక్తిగతంగా ఉపయోగించే కార్లు, బైకులను వాణిజ్యేతర వాహనంగా పరిగణించనున్నారు. ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఉన్నారా? వంటి వివరాలు నమోదు చేయనున్నారు.

ఇంట్లో టివి ఉన్నా ఆస్తి ఉన్నట్లే

ఇంట్లో టివి ఉన్నా దానిని ఆస్తిగానే నమోదు చేయనున్నారు. వీటితో పాటు ల్యాప్‌టాప్, కంప్యూటర్, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, ఎసి వంటి పరికరాలనూ ఆస్తులుగానే పరిగణించనుంది. గత నెల ఎంత మొత్తంలో కరెంట్ బిల్లు చెల్లించారో వివరాలు సేకరించనున్నారు. తాగునీటి కోసం ట్యాప్ కనెక్షన్, పబ్లిక్ ట్యాప్, చేతిపంపులు, బావులు, సీసా నీళ్లు ఇలా ఏవి వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకోనున్నారు. కుటుంబం పక్కా ఇంట్లో నివసిస్తుందా లేక కచ్చా ఇంట్లో ఉంటున్నారో వివరాలు నమోదు చేయనున్నారు. ఇంట్లో వంట గ్యాస్ వినియోగిస్తున్నారా? లేక కట్టెలు, బొగ్గు వంటి వంట చెరుకు ఉపయోగిస్తున్నారా? తెలుసుకు నమోదు చేయనున్నారు. అర్బన్ ప్రాంతాల్లో సొంత ఆస్తులు ఏమైనా ఉన్నాయా వంటి అంశాలను సేకరించనున్నారు.

సర్వేపై ఆందోళన

ప్రభుత్వం చేపడుతున్న సర్వేపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించిన తర్వాత రేషన్ కార్డులను అందజేసి వారికి సరుకులను అందిస్తోంది. ఇప్పుడు మళ్లీ నిరుపేదల గుర్తింపు పేరుతో సర్వే చేపట్టడంపై అందరిలోనూ అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రజల్లో ఇటువంటి సందేహాలు వస్తాయని ముందుగానే అంచనా వేసిన ప్రభుత్వం సర్వేతో సంక్షేమ పథకాలకు ఇబ్బంది ఉండదని చెప్పాలని సిబ్బంది సూచించింది. ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా అవసరమైన కుటుంబాలకు సంపన్నపరులైన వ్యక్తుల ద్వారా సాయం అందిస్తుందని వివరించాలని చెప్పింది. కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకోవడానికే సర్వే చేస్తున్నామని చెప్పాలని సూచించింది.

పి4తో మేలేనా?

1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణల వచ్చిన అప్పటి నుంచి పాలకులు అమలు చేసిన పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్ షిప్ (పిపిపి) విధానం ఎంత వినాశనకరమో వేరే చెప్పనక్కర్లేదు. ఉదాహరణకు ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పటి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రికల్ బోర్డు (ఎపిఎస్ఇబి)ని మూడు ముక్కలు చేశారు. అందులో విద్యుత్ పంపిణీని డిస్కమ్‌లు (ప్రయివేట్)కు అప్పగించారు. ఇప్పుడు అవే కంపెనీలు వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలను పెంచుతూ ప్రజలపై తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా తెచ్చిన పి4 విధానంపైనా ప్రజల్లో అవే రకమైన సందేహాలు నెలకొన్నాయి. సంపన్న పరులకు ఏ ప్రభుత్వమూ సంక్షేమ పథకాలు వర్తింపచేయదు. వృద్ధులను సంపన్న పరులుగా నమోదు చేయడం వారికి, ఆ కుటుంబానికి మరే పథకాలు వర్తించవా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రభుత్వం సర్వేలో సేకరిస్తున్న ఆస్తులు, ఇళ్లు, వాహనాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలునూ ఆస్తులుగా పేర్కొనడం ద్వారా తమ ఆర్థిక పరిస్థితి బాగున్నట్లుగానే పరిగణించి సంక్షేమ పథకాలకు దూరం చేస్తుందా అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. పేదల్లో ఉన్న 20 శాతం మందినే అత్యంత నిరుపేదలుగా గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్లు ప్రభుత్వం పేర్కొనడం, సర్వేలో సేకరిస్తున్న వివరాలు మరింత అనుమానాలకు తావిస్తోంది.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు

మున్సిపల్ కమిషనర్ రామారావు

పలాస : ప్రభుత్వం చేపడుతున్న 'మన ఇల్లు మన గౌరవం' పథకం కింద లబ్ధిదారులు పలాస పురపాలక సంఘానికి సంబంధించి రామకృష్ణాపురం అలేఅవుట్‌లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆదేశించారు. అవిపూర్తి చేయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఏమినిటీ కార్యదర్శులపై ఉందన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో రామకృష్ణాపురం లేఅవుట్ ప్రత్యేక అధికారి బి.రమణమూర్తి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల కోసం లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్, సచివాలయాల ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ లక్ష్మీబాయి

పి-4 సర్వే వేగవంతం

టెక్కలి రూరల్ : పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పబ్లిక్, ప్రయివేట్, పీపుల్ పార్టనర్‌షిప్ -4 సర్వేకు కార్యాచరణ రూపొందించిందని ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో శుక్రవారం సమీక్షించారు. ఈ సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ఉపయోగించి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల 8 నుంచి 15 వరకు సర్వే పూర్తి చేయాలన్నారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ఈ సర్వేపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించి అన్నిశాఖల సమన్వయ, సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.

ఐదో షెడ్యూల్డ్‌తో కూడిన ఐటిడిఎను ఏర్పాటు చేయాలి

మెళియాపుట్టి: ఐదో షెడ్యూల్డ్‌తో కూడిన ఐటిడిఎను ఏర్పాటు చేయాలని ఆదివాసీ చైతన్య వేదిక, ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మెళియాపుట్టి కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని జీరో అవర్స్‌లో ప్రస్తావించడంతో గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించి హామీనివ్వడం అభినందనీయమన్నారు. అయితే ఐదో షెడ్యూల్డ్‌తో కూడిన ఐటిడిఎ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ చైతన్య వేదిక మండల అధ్యక్షులు జన్ని కూర్మారావు, పలువురు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

కొత్తూరు: మండలంలోని మెట్టూరు-బిట్టు వన్ పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ 9 నెలలుగా వేతనాలు చెల్లించాలని సిరిపురం దండాసి, దిమ్మిడి రామారావులు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ నీరజను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 2022లో పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ విధుల్లో చేరారని అన్నారు. వేతనాలపై సర్పంచ్ అడపాక శంకరరావును అడుగుగా కంప్యూటర్ ఆపరేటర్‌తో మాట్లాడి వేతన బకాయి చెల్లిస్తామన్నారు.

పవన్‌ను విమర్శించే హక్కులేదు

టెక్కలి: ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు కె.పవన్‌కళ్యాణ్‌ని విమర్శించే హక్కు వైసిపికి లేదని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితగతులను పురోగభివృద్ధి సాధిస్తూ... ప్రజలకు అనుకూలంగా కూటమి పాలన సాగుతుందన్నారు. వైసిపి పాలన అంతా కల్లబొల్లి మాటలతోనే సాగిందని విమర్శించారు.

వైద్యరంగ పరిశోధనల్లో సిద్ధార్థ్ ప్రతిభ

డాక్టరేట్ అందుకుంటున్న సిద్ధార్థ్

కవిటి : మండలంలోని బాలాజిపుట్టుగలో రైతు కుటుంబానికి చెందిన లోళ్ల దశరథ, జగదాంబ కుమారుడు లోళ్ల సిద్ధార్థ్ ఫార్మాస్యూటికల్ పరిశోధనలో అద్భుత విజయాన్ని సాధించినట్లు గీతం యూనివర్సిటీ ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (ఎస్ఒపి) ఆయనకు పి హెచ్‌డి పట్టా అందజేసింది. గీతం హైదరాబాద్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన 'మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ ఇన్ బయోలాజికల్ మ్యాట్రిక్స్ బై అప్లికేషన్ టు ఫార్మకోకైనటిక్ స్టడీస్' అనే శీర్షికతో సిద్ధార్థ చేసిన మార్గదర్శక పరిశోధన ఔషధ శాస్త్రాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందని ఈ సందర్భంగా నిపుణులు అభినందించారు. డాక్టర్ సిద్ధార్థ అధ్యయనం మానవ ప్లాస్మాలో కాప్మాటినిబ్, ఫోస్టెంసావిర్, రెలుగోలిక్స్ కచ్చితమైన పరిమాణీకరణ కోసం అత్యంత సున్నితమైన పద్ధతుల అభివృద్ధి ధ్రువీకరణకు దారితీసిందన్నారు. ఈ అత్యాధునిక విశ్లేషణాత్మక పద్ధతులు ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలు, ఔషధ అభివృద్ధి, క్లినికల్ పరిశోధన చికిత్స ఔషధ పర్యవేక్షణలో కీలకమైనవిగా పేర్కొన్నారు. బయోఫార్మాస్యూటికల్ విశ్లేషణలో మెరుగైన కచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తాయి. ఫార్మసీ, సైన్స్ విభాగాల విశిష్ట అధ్యాపకులు విభాగాధిపతులు, ది ఫోరం ఫర్ బెటర్ శ్రీకాకుళం సంస్థ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు దుర్గా ప్రసాద్ గొండ్యాల, పలువురు సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎపిపిగా అచ్చెన్నాయుడు

టెక్కలి : టెక్కలి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎపిపిగా కోటబొమ్మాళికి చెందిన కింజరాపు అచ్చెన్నాయుడును నియమిస్తూ... న్యాయస్థానం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఎపిపిగా నియామకంపట టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, న్యాయవాదులు పేడాడ బాబూరావు, సాయిరాజ్, వైకుంఠరావు పాణిగ్రాహి, రాజేశ్వరరావు, వెంకటరావు, పైలచంద్రుడు అభినందిచారు.

కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రద్దు చేయాలి

కంపెనీలకు ధారాధత్వం చేస్తే అభివృద్ధి ఎలా అవుతుందని ప్రశ్నించారు. కార్గో ఎయిర్‌పోర్టు కేవలం మూలపేట పోర్టు సరుకులను రవాణా చేయడానికి మాత్రమే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అందువల్ల మూలపేట పోర్టుకి కేటాయించిన 2279 ఎకరాల్లో కార్గో ఎయిర్‌పోర్టుకు అందులో 300 ఎకరాలు కేటాయిస్తే ఈ జిల్లాలో ఎక్కడా బలవంతపు భూసేకరణ చేయనవసరం ఉండదన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలన్నా, ప్రజల ఆదాయం పెరగాలన్నా, వంశధార బ్యారేజ్ ఆధునికీకరణ చేసి చివరి భూమి వరకు సాగునీరు ఇవ్వాలన్నారు. వంశధార బ్యారేజ్ ఆధునికీకరణకు కేంద్రమంత్రి నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని కోరుతూ దశల వారి పోరాటాన్ని చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి చాపర వేణుగోపాల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గొరకల బాలకృష్ణ, కార్యదర్శి జోగి అప్పారావు. పోట్టి ధర్మారావు, గుంటు లోకనాతం, చిత్త గున్నయ్య, మర్ల సంతోష్, మైలపల్లి శేఖర్, నల్ల పరుశురాం, గుంటి జోగిరాజు, జీడీ రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, యువజన నాయకులు దున్న హరికృష్ణ, దున్న రామారావు, పొట్టి మోహనరావు, కోనేరు రమేష్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి...

రైస్‌మిల్లు కార్మికులకు వేతన ఒప్పందం

ప్రసుతం ఇస్తున్న వేతనంపై 19.5 శాతం అదనంగా ఇచ్చేందుకు ఇరువురి మధ్య అంగీకారం కుదరింది. తొలుత సిఐటియు నాయకుడు ఎన్.గణపతి మాట్లాడుతూ కనీసం 25 శాతం వేతనం పెంచితే కార్మికులకు ఎంతో వినియోగపడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో వేతనాలు పెంచితే మొదటికే ముప్పు వస్తుందని, దీన్ని తగ్గించాలని సంఘ అధ్యక్షుడు కోరారు. దీనిపై సుదీర్ఘంగా చర్చలు అనంతరం వెంకన్నచౌదిరి సూచనల మేరకు 19.5 శాతం వేతనం పెంచాలని సూచించడంతో ఇరువురూ అంగీకరించారు. అనంతరం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకొని శనివారం నుంచి విధులకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కార్మికులు కె.కేశవరావు, బి.మల్లేసు, లచ్చయ్య, కె.బాలకృష్ణ, వ్యాపారులు వి.జగదీష్, వీరభద్రరావు, వి.శివ పాల్గొన్నారు.

అభినందనలు

మందస : పోరాడి విషయం సాధించుకున్న నూతన వేతన ఒప్పందం కోసం పోరాటం చేసి విజయం సాధించిన సిద్దూరు రైస్‌మిల్లు కార్మికులకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎన్.గణపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సమ్మెను విరమించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.కేశవరావు, రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.బాలకృష్ణ, కె.కృష్ణారావు, ఎన్.అచ్చయ్య, బి.మల్లేష్ పాల్గొన్నారు.

ఒప్పంద పత్రం అందజేస్తున్న నాయకులు

మిస్సింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి

జిల్లా వ్యాప్తంగా ఉన్న డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో శుక్రవారం సమీక్షించారు. అదృశ్యం, రోడ్డు ప్రమాదాల కేసులు దర్యాప్తు, విచారణ, హిట్ అండ్ రన్ కేసుల దర్యాప్తు ప్రస్తుత స్థితి, కేసులో సాధించిని పురోగతి తదితర అంశాలపై మాట్లాడారు. దర్యాప్తు పూర్తయిన ప్రతి కేసు వివరాలను సిసిటిఎన్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తప్పిపోయిన వ్యక్తులను గుర్తించేందుకు అన్నీ విధాల పూర్తిస్థాయి ప్రయత్నం చేయాలన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న వ్యక్తులు ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిగత వివరాలు పరిశీలించి ఎక్కడున్నారనే విషయాన్ని గుర్తించి ఆ చోటుకు పోలీసు బృందాలు పంపించి కేసులను చేధించాలని సూచించారు. సాంకేతిక ఆధారాల ద్వారా కూడా వ్యక్తులు సమాచారం తెలుసుకొని కేసులు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.వి.రమణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం నగరపాలక సంస్థ - శ్రీకాకుళం

ఆర్.ఓ.సి.నెం.102654/2019/A2, తేది.06-03-2025

బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో మార్కెట్ మరియు రోడ్ మార్జిన్స్ లలో 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు గానూ, ఆశీలు వసూళ్ళు చేసుకోను హక్కు కొరకు మరియు కబేళా మొదలగు గుర్తలకు మరియు ఖాళీ షాప్ రూములకు వాటికి ఎదురుగా చూపబడిన కాలములకు లీజుకు ఇచ్చు విషయములో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వారిచే గాని లేదా వారి వలన అధికారము పొందబడిన వారి చేతనైనను తేది: 15-03-2025న శనివారం ఉదయం 11.00 గంటలకు ప్రారంబించబడి బహిరంగ వేలం నిర్వహించబడును. అవసరమైనచో ఆ తరువాత దినముల యందు బహిరంగ వేలము కొనసాగును.

వ. నెం	వేలం వేయబడు గుత్తలు	కాల పరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	రిజిస్ట్రేషన్ ఫీజులు	సాల్వెన్సీ సర్టిఫికేట్ మొత్తం	వేలం తేది
1	మార్కెట్ ఫీజువసూలు చేసుకొనుటకు మరియు పురపాలక సంఘ ఆవరణలోని వీధులలోని అమ్మజూపే వస్తువులపై ఫీజు వసూలు చేసుకొనుట	తేది:01.04.2025 నుండి తేది:31.03.2026 వరకు	హెచ్చు పాట	రూ.3,00,000/- మిగిలిన ధరావత్తు పాటఅనంతరం తక్షణమే చెల్లించవలెను.	పాట మొత్తము పై రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి నిబంధనలు ప్రకారము ఫీజు చెల్లించవలెను	రూ.10,00,000/-	వేలం తేది.. 15.03. 2025 ఉదయం 11.00 గంటల నుండి
2	మేకలు, గొర్రెలు, వధశాలలో ఫీజు వసూలు చేసికొనుటకు	తేది:01.04.2025 నుండి తేది:31.03.2026 వరకు	హెచ్చు పాట	రూ.10,000/-	పాట మొత్తము పై రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి నిబంధనలు ప్రకారము ఫీజు చెల్లించవలెను	రూ.50,000/-	

వ. నెం	వివరములు	కాల పరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలం తేది
1	శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్ నందు గల ఖాళీగా ఉన్న 22 షాపులు సి బ్లాకు మెట్లు గది & C-45, C-47 = 03 ఇ&ఫ్ బ్లాకు మెట్లు గది 82,86 = 03 ఒ.ఎస్ -1 నుండి 15 వరకు మరియు TS-14 = 16	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	వేలం తేది.. 15.03. 2025 ఉదయం 11.00 గంటల నుండి
	శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ మార్కెట్ మొదటి అంతస్తు నందు గల ఖాళీగా ఉన్న 47 షాప్ రూములకు ఎబ్లాక్-01 నుంచి 11&13,15,16 =14 బి బ్లాక్ -- 21, 22,23, 24, 28, 29 &31, 34 = 08 సిబ్లాక్ -- 42 నుంచి 49 = 08 డి బ్లాక్-- 51 నుంచి 61& 64 నుంచి 68 = 17 మొత్తము = 69	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
	పై షాప్ రుములలో మొదట అంతస్తు ఎస్.సి (S.C) లకు ఎ బ్లాక్ లో13&1,3,4,5,6,8,10,11 బి బ్లాక్ లో షాప్ నెం.34 & 28,29 సి బ్లాక్ లో షాప్ నెం. 48&43,44,45 డి బ్లాక్ లో షాప్ నెం. 66,67&,51,52,57,61,64 ఎస్.టి (S.T) లకు-ఎ బ్లాక్ లో షాప్ నెం. 16&7,9,15 బి బ్లాక్ లో షాప్ నెం-31 సి బ్లాక్ లో షాప్ నెం - 46 & 49 డి బ్లాక్ లో షాప్ నెం : 66,67&51,52,57,61,64 నాయ బ్రహ్మణులు మరియు రజకులకు ఎ బ్లాక్ లో షాప్ నెం: 2 బి బ్లాక్ లో షాప్ నెం: 22 సి బ్లాక్ లో షాప్ నెం. 47 డి బ్లాక్ లో షాప్ నెం. 53,58,59,60,65 వికలాంగుల (P/H) కేటగిరి : గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్ నెం C మెట్ల గది. గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్ నెం D మెట్ల గది గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్ నెం E/F మెట్ల గది					
2	శ్రీ పొట్టి శ్రీ రాములు మునిసిపల్ మార్కెట్ నందు గల E&F బ్లాక్ మొదటి అంతస్తు పై గల ఓపెన్ ఏరియా 40.00X28.00 చ.అ-1, 40.00X28.00 చ.అ -2	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరమలు	హెచ్చు పాట	రూ.1,50,000/-	రూ.10,00,000/-	వేలం తేది.. 15.03. 2025 ఉదయం 11.00 గంటల నుండి
3	Opp: N.T.R M.H SCHOOL వద్ద గల షాపు నెంబర్లు-21,22,25,27,28,29 పై షాపు రూములలో జనరల్ కేటగిరికి చెందిన షాప్ నెం- 22,29 = 02 S.C లకు షాపు నెం-,25,27,28 = 03 ST లకు షాపు నెం-21 = 01 మొత్తం = 06	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.5,00,000/-	
4	గాంధీ పార్క్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాప్ నెం : 22,23 పై షాప్ రూములలో SC కేటగిరికి షాప్ నెం-22. రజక / నాయి బ్రాహ్మణ షాప్ నెం-22 మొత్తం = 02	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.1,00,000/-	
5	శ్రీ పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద గల మొదటి అంతస్తు నందు గల ఖాళీగాఉన్న షాప్ రూములకు షాపు నెం. 01 నుండి 06 మరియు 8 నుండి 10 = 09 పై షాపు రూములలో S.C లకు షాపు నెం-,1,2,4,6,9 ST లకు షాపు నెం-3,8 మరియు నాయ బ్రహ్మణులు షాపు నెం : 5	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	వేలం తేది.. 15.03. 2025 ఉదయం 11.00 గంటల నుండి
6	శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ మార్కెట్ నాగావళి కృష్ణ లైన్ నందలి గ్రౌండ్ ఫ్లోర్ నందు వికలాంగుల కేటగిరిక చెందిన మెట్ల గది మొదటి అంతస్తునందు గల ఖాళీగా ఉన్న 10 షాపు రూములు పై షాపు రూములలో S.C లకు షాపు నెం-,1,2,4,6 & 8 ST లకు షాపు నెం-3,7&10 మరియు నాయ బ్రహ్మణులు షాపు నెం : 9.		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
7	నానుబాల వీధి షాపింగ్ కాంప్లెక్స్ , షాపు నెం: 01, 2 , &6 = 3 షాపులు పై షాప్ రుములలో ఎస్.సి(S.C) లకు షాప్ నెం: 6 రజక/నాయిబ్రాహ్మణ లకు- షాప్ నెం: 1 వికలాంగుల లకు షాప్ నెం : 02		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	

వ. నెం	వివరములు	కాల పరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలం తేది
8	మేదర వీధి షాపింగ్ కాంప్లెక్స్ నందలి (మొదటి అంతస్తు) నందలి షాపు నెం-1 నుండి 4 & 6 నుండి 10 షాపులు= 9 షాపులు SC కేటగిరి కి షాప్ నెం -1,10 , ST కేటగిరి కి షాప్ నెం -3,7 P/H కేటగిరి కి షాప్ నెం - 4 , రజక/నాయిబ్రాహ్మణ లకు- షాప్ నెం: 2,6,8,9	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	వేలం తేది.. 15.03. 2025 ఉదయం 11.00 గంటల నుండి
9	7 రోడ్ జంక్షన్ రాజధాని షాపింగ్ కాంప్లెక్స్ నందలి 8,9 జనరల్ కేటగిరి కి చెందినా షాపు నెం-8,9 = 3 షాపులు	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	
10	7 రోడ్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరి షాపు నెం-1 (డైరీ ఫాం)		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
11	పాలకొండ రోడ్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరి చెందిన షాప్ నెం: 2, 5 నుండి 9 వరకు = 6 షాపులు		హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	
12	OPP మునిసిపల్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి స్టాల్ నెం -- 7,9,10,11,12,13 = 06 షాపులు పై షాప్ రుములలో, ఎస్.సి (S.C) లకు స్టాల్ నెం: ,13 ఎస్.టి (S.T) లకు -- స్టాల్ నెం : 09	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.60,000/-	రూ.10,00,000/-	
13	అంబేద్కర్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరికి చెందిన షాపు నెం - 2,4 మరియు 5 = 03 షాపులు	లీజు కిచ్చిన తేది నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	
14	మున్సిపల్ ఆఫీస్ బ్యాక్ సైడ్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం -1 నుండి9 వరలకు = 09 షాపులు పై షాప్ రుములలో, ఎస్.సి (S.C) లకు షాప్ నెం: 04		హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	

షరతులు:- 1. టెండర్ కం వేలం పాటలో పాల్గొన దలచిన వారు వేలం పాట మొదలు పెట్టె ముందర డిపాజిట్ చెల్లించి తేది:14.03.2025.తారీఖు సాయంత్రం గం 5.00 లోపు పొందిన సాల్వెన్సీ సర్టిఫికేట్ తో పాటు ఒరిజినల్ ఇ.సి దాఖలు చేసి వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. **2.** ప్రభుత్వ ఉత్తర్వులు G.O.MS.No.56, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (J1) తేది : 05-02-2011 నకు లోబడి షరతులు వర్తించును. **3.** నగరపాలక సంస్థ నకు చెందిన ఖాళిగా ఉన్న షాపులుపూర్తి వివరముల కొరకు కార్యాలయ పని చేయు వేళలో రెవిన్యూ సెక్షన్ ను సంప్రదించగలరు.

సం / **పి.వి.వి.డి ప్రసాద్‌రావు**
కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

నేడు ఎల్లమ్మ జాతర

ప్రజాశక్తి- పలాస

పలాసలో శనివారం జామి ఎల్లమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏటా శివరాత్రి దాటిన తొమ్మిదో రోజున ఎల్లమ్మజాతర నిర్వహిస్తుంటారు. తర్లకోట జమిందార్ల కాలం నుంచి సంప్రదాయ పద్ధతిలో ఎల్లమ్మజాతరను నిర్వహిస్తారు. ఆలయ నిర్వాహకులు కొల్లకోట శ్రీనివాసరావు తలపై పెటుకొని సంప్రదాయ పద్ధతిలో జమిందారి వంశస్థులు ఆలయానికి వెళ్తారు. దీంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

యాత్రకు భారీ బందోబస్తు

ఎల్లమ్మ జాతరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. ఐదుగురు ఎస్ఐలు, ఏడుగురు ఎఎస్ఐలు, కానిస్టేబుళ్ళ, హోంగార్డులు, స్వచ్చంద సిబ్బందిని నియమించామని సిఐ సత్యనారాయణ తెలిపారు. ఎక్కడా ఇటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టామన్నారు. ఉదయం 6 నుంచి రాత్రి 2 గంటల వరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని తెలిపారు. పలాస వైపు నుంచి కాశీబుగ్గ వైపు వచ్చే వాహనాలు కోసంగిపురం, బెండి గెట్ వైపు నుంచి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. జాతరకు వచ్చే వారు పలాస జూనియర్ కాలేజీ, రైల్వే మైదానాల్లో వాహనాలను నిలుపుదల చేయాలి.

సిద్ధమైన ఆలయం

ఆర్‌డిఒ సందర్శన

ఎల్లమ్మ జాతరలో భాగంగా శుక్రవారం ఆర్‌డిఒ జి.వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయం వద్ద తాగునీరు, వైద్య వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఆర్‌డిఒ దంపతులను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎల్లంపల్లి నిర్వాహకులు అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ధరకే జనరిక్ మందులు

డిఎంహెచ్ఒ బాలమురళీకృష్ణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తక్కువ ధరకు నాణ్యతతో కూడిన జనరిక్ మందులను పిఎం జన్ ఔషది పరియోజన పథకం ద్వారా ఏర్పాటైన మందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.బాలమురళీకృష్ణ సూచించారు. రెడ్‌క్రాస్, ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా సంయుక్తంగా జనరిక్ మందుల వాడకంపై డిఎంహెచ్ఒ కార్యాలయం ఆవరణలో గల రెడ్‌క్రాస్ భవనంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ఏడు కేంద్రలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, బిజెపి జిల్లా అద్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు, తూర్పు గోదావరి జిల్లా ఎస్.పి.నరసింహా కిషోర్, డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఎడి ఎం.చంద్రరావు, రాష్ట్రీయ స్వాస్త్య కార్యక్రమం నోడల్ అధికారి రాజేష్, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎంజిఆర్‌కు సన్మానం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని కోరుతూ శాసనసభలో ప్రస్తావించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు శుక్రవారం గిరిజన సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం విజయవాడలోని ఒక హోటల్లో ఆయనను కలిసి సన్మానించారు. జిల్లాలో ఎక్కువగా గిరిజనులు ఉన్న మండలం మెళియాపుట్టి అని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం గిరిజన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి మాజీ ఎంపిపి గిరిజన సంఘ నాయకుడు బైరిసింగి లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈయనతో పాటు మర్రిపాడు-సి సర్పంచ్ రవ్వల గణపతిరావు, రాజమోహన్ మాస్టర్, పినకాన అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మహిళలు మహారాణులు

'స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే సృష్టే లేదు' 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికాలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలన్న డిమాండ్‌తో భారీ నిరసన చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఈ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలు అభిప్రాయాల మాలిక.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

మహిళలు ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలి. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళ రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. ప్రశాంతంగా ఉన్నప్పుడే కుటుంబ సంరక్షణ చూడగలం. సైబర్ నేరగాల నుంచి రక్షణ పొందాలి. అది మహిళల అవగాహనతోనే సాధ్యమవుతుంది. శాఖాపరంగా మహిళా ఆరోగ్యంపై, సైబర్ నేరాలపై, మహిళా రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. మహిళా దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియంలో సదస్సు నిర్వహిస్తున్నాం.

- బి.శాంతిశ్రీ, ఐసిడిఎస్ పీడీ

మహిళలు స్వశక్తితో ఎదగాలి

మహిళలు స్వశక్తితో ఎదగాలి. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళలకు కుటుంబ సభ్యులు ప్రోత్సహం అవసరం. మహిళల్లో ఇంకా చైతన్య స్థాయి పెరగాలి. ఇప్పటికే అన్ని రంగాల్లో మహిళలు ప్రధాన బాధ్యత నిర్వహిస్తున్నారు. పురుషులతో సమానంగా మహిళ కూడా ముందుండాలి. మహిళలు శ్రమ దోపిడీ నుంచి 1857లో పోరాడి సాధించుకున్న మహిళా హక్కులనే మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. మహిళ తల్లిగా, చెల్లిగా, భార్యగా, ఇంటా, బయట అన్ని రంగాలలోనూ ముందు ఉండాలి. కుటుంబంలో ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా మగవారితో సమానంగా చదివించాలి. విద్య మహిళా అభివృద్ధికి అవసరం. మహిళలు తమ కాళ్లపై తాను నిలబడాలని స్వశక్తితో జీవించాలి. సమాజంలో మహిళలపై ఇప్పటికే వివక్షత కొనసాగడం బాధాకరం. మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి.

- ఇ.అనురాధ, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి

సమాజ అభివృద్ధికి మహిళలే కీలకం

మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వవలంబన అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవం, తన కుటుంబం అభివృద్ధి చెందుతుంది. సమాజంలో ఇప్పటికీ మహిళలపై కొన్నిచోట్ల గౌరవం దక్కలేదు. అందుకే మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే స్వేచ్ఛ, స్వాతంత్రం ఉంటుంది. మహిళల అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి తోడ్పడే బాలికలకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయులు మహిళా సాధికారత సాధనలో మరింతగా భాగస్వామ్యం కావాలి. ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారు. కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారు. రాజకీయాల్లోనూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు.

- కె.ఆర్.రజని, బిఆర్ఎయు, ఎచ్చెర్ల

ఆర్థిక స్వతంత్రత కావాలి

మహిళలకు అర్థిక స్వతంత్ర వచ్చినాడే అభివృద్ధి చెందుతారు. మహిళకు దినోత్సవ శుభాకాంక్షలు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషాధిక్య ప్రపంచంలో కొంతవరకు నిలదొక్కుకున్నారు. వంటింటి ఇంటికే పరిమితం కాకుండా ఉద్యోగ, రాజకీయ, సామాజిక, పరిపాలన పరంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఇంకా మహిళలు మరింత సమర్థవంతంగా సేవలందించి వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి. చట్టసభల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్ సాధించినప్పుడే అసలైన మహిళ సాధికారత సాధించగలం. ఆ రకంగా అందరం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళకు రక్షణగా దిశగ ప్రభుత్వాలు చట్టాలు అమలు చేయాలి. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి.

- చింతాడ లక్ష్మీబాయి, ఎంపిడిఒ, టెక్కలి

సమానత్వం సాధించాలి

మహిళలు పురుషులతో పాటు సమానత్వం సాధించాలి. అప్పుడే మహిళా అభివృద్ధి సాధ్యం. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి. వారు హక్కుల కోసం తెలుసుకొని ముందుకు సాగాలి. కుటుంబ పోషణకు మహిళ ఎంతో సహాయపడుతుంది. రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు రావాలి. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు పాత్ర ఎంతైనా అవసరం. మహిళా సంరక్షణ ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి.

- కె.కవిత, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు

విద్యతోనే మహిళాభివృద్ధి

మహిళలు విద్యావంతులైతేనే అభివృద్ధి సాధ్యం. మహిళా సాధికారకతే ఆధునిక సమాజ నినాదం కావాలి. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళలు ఇప్పటికే కుటుంబ సంరక్షణలోనూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లోనూ, ఉద్యోగ, వ్యాపార కార్యకలాపాల్లోనూ తమ శక్తిని నిరూపించుకుంటున్నారు. మహిళల సాధికారికత సమాజాన్ని మరింత దృఢంగా ముందుకు నడిపిస్తుంది. ఆరోగ్యం, విద్య, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

- శోభారాణి, ఐసిడిఎస్ పిఒ

అఘాయిత్యాలపై కఠిన చర్యలు ఉండాలి

మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు ఉండాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ప్రస్తుతం దిశ చట్టం ఉన్నా వాటిని అమలు చేసే దాంట్లో లోపం ఉంది. తప్పు చేసిన వారికి వెంటనే శిక్ష అమలయ్యే ఫాస్టుట్రాక్ జడ్జిమెంట్ ఉండాలి. అప్పుడే వారికి భయం పుడుతుంది. మహిళలు 33 శాతం రిజర్వేషన్ ఉపయోగించుకుని మరింత అభివృద్ధి చెందాలి. ప్రభుత్వాలు కూడా అందుకు ఇంకా సహకారం అందించాలి. మహిళా కుటుంబాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేలా ఆరోగ్యం, చదువులో కొంత అవగాహన పెరిగినా... ఇంకా పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మేకిన్ ఇండియాలో మహిళా పాత్ర పెంచాలి. మహిళల అవగాహన పెరిగితే అది సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతుంది. అందుకు అందరం కృషి చేయాలి. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

- డాక్టర్ పి.సిందూర, లయన్స్‌క్లబ్ కార్యదర్శి, శ్రీకాకుళం సెంట్రల్

విద్యాభివృద్ధి పెరగాలి

మహిళల్లో విద్యాభివృద్ధి పెరిగినట్లయితే అన్ని రంగాల్లో ముందుంటారు. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. విద్యలో అభివృద్ధి చెందితే మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తారు. మహిళ రక్షణ చట్టాలు తెలుసుకొని హక్కుల కోసం ప్రతిఘటించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మూఢనమ్మకాలను విస్మరించి సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. తద్వారా అభివృద్ధి చెందుతారన్నారు. సోషల్ మీడియా మోసాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి. అవసరం మేరకు పోలీసుల సహకారం తీసుకొని రక్షణ పొందాలి. మహిళలు ఆరోగ్యంతో పాటు కుటుంబ సంరక్షణ బాధ్యతతో ఉంటున్నారు. మహిళా అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేయాలి

- పి.సుజాత, బిఆర్ఎయు రిజిస్టర్

మహిళలు ప్రతిభకనబర్చాలి

మహిళలందరూ మంచి ప్రతిభ కనబరిచి అన్ని రంగాల్లో ముందంజులో ఉంటున్నారు. ఇది గర్వించతగ్గ విషయం. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలి. పనిప్రదేశంలో మహిళలకు రక్షణగా ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. మనవంతు ప్రయత్నంగా సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యం, విద్య, మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. మహిళలు తన కాళ్లపై తాను నిలబడాలని స్వశక్తితో జీవించాలి.

- ప్రమీలారాణి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

కఠిన చట్టాలు అమలు చేయాలి

మహిళల రక్షణకు ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేసి, రక్షణ కల్పించాలి. ప్రభుత్వాలు ఎన్ని రకాల చట్టాలను తీసుకువస్తున్నా అవి పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కరువవుతోంది. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా మహిళలు ఇంకా వెనుకబాటు జీవితాన్ని గడుపుతున్నారు. ముఖ్యంగా తాగునీటి కోసం మహిళలు దూరప్రాంతాలకు కాలినడకన వెళ్లి ఊటనీరు తీసుకొస్తున్న సందర్భాలు ప్రతి నిత్యం దర్శనమిస్తున్నాయి. మద్యనిషేధానికి ప్రభుత్వం చర్యలు శూన్యం. ప్రతి గ్రామంలో సారా, మద్యం అమ్మకాలు సాగుతున్నాయి.

- దువ్వాడ వాణి, జెడ్‌పిటిసి టెక్కలి

అమ్మతనం ఆమె సొంతం

మహిళ ఆరాటం
ఎనలేని జీవన పోరాటం
పిల్లల్ని తీర్చిదిద్దిన వైనం
అమేయ గుణ సంపన్నము
ఉద్యోగంలో నిబద్ధత
భావితరాలకు భద్రత
అమ్మలోని
అ..... అనురాగానికి ప్రతీక
మ..... మమకారానికి దీపిక
పై రెండింటికి వారే
ఒక వేదిక.

- రచన: ఎం శాంత కుమారి, ఇఒ, గ్రామ పంచాయతీ సోంపేట

ఆలోచనా సరళిని మార్చేస్తున్న సెల్‌ఫోన్

మహిళలపై పెరుగుతున్న దాడులు, అవమానవీయ ఘటనలకు సెల్‌ఫోన్ ప్రభావమే కారణమవుతోంది. మానసిక ఒత్తిడి పెరుగుతోంది. పిల్లలపై శ్రద్ధ తగ్గుతోంది. దీనివల్ల పిల్లల్లో అభద్రతాభావం ఏర్పడుతుంది. క్రమశిక్షణ లోపిస్తోంది. మహిళల్లో నేర ప్రవృత్తి, మానసిక రుగ్మతలకు సెల్‌ఫోన్ కారణమవుతోంది. ఈ ఒత్తిడి నుంచి బయటపడేందుకు మహిళలు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకుని సాంస్కృతిక వేడుకలు, పుస్తకాలు చదవడం వంటివి అలవర్చుకోవాలి.

- డాక్టర్ కె.చంద్రకళమల్లేశ్వర్, సైకాలజిస్టు, శ్రీకాకుళం

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

నా విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే పూర్తయింది. చాలా సమస్యలను చూసి ఈ స్థానానికి వచ్చాను. మహిళలు అడ్డంకులను అధిగమించడానికి, లక్ష్యాలపై దృష్టి పెట్టడానికి, కష్ట సమయాల్లో పట్టుదలతో ఉండటానికి ధైర్యం చాలా అవసరం. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ధైర్యం శారీరకంగా, నైతికంగా ఉండవచ్చు. శారీరక ధైర్యం అనేది నొప్పిని ఎదుర్కొంటుంది. అయితే నైతిక ధైర్యం ఏ పరిస్థితిలోనైనా సరైన పనిచేస్తుంది. ఆధునిక ప్రపంచంలో భయాన్ని విడిచిపెడితేనే ముందుకు నడవగలం. దానివల్ల సమాజంలో మహిళలపై ఉన్న వివక్షత కూడా తగ్గుతుంది. మహిళలు ఉద్యోగంతో పాటు కుటుంబ సంరక్షణలోనూ భాగస్వాములుగా ఉన్నారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

- బి.కరుణశ్రీ, పర్యావరణ ఇంజినీర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

మహిళలు ముందుండాలి

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి. తద్వారా మహిళా సాధికారత సాధించాలి. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తితో మాట్లాడారు. ఉద్యోగంతో పాటు కుటుంబ పోషణలోనూ ప్రధాన పాత్ర మహిళలు పోషిస్తున్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముమ్ముందు అభివృదిద్ధి చెందాలి. విద్యార్థి దశ నుంచి చదువుపై శ్రద్ధ పెరగాలి. ఆరోగ్యం చక్రంగా చూసుకుని అభివృద్ధి వైపు ప్రయాణించాలి. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి. కుటుంబ సంరక్షణలో మహిళ పాత్ర కీలకం.

- గడ్డమ్మ, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్

మహిళలకు విద్యపై శ్రద్ధ పెరిగింది

మహిళలను చదివించాలంటేనే ఇబ్బంది పడిన తల్లిదండ్రులు ఇప్పుడు ఆసక్తి చూపిస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మహిళలు 33 శాతం రిజర్వేషన్ ఉపయోగించుకుంటున్నారు. బాల్య వివాహాలు తగ్గాయి. మహిళలు తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి స్వశక్తితో కషి చేస్తున్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన చట్టాలను, మహిళలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. విమానయానశాఖలో సైతం ఉద్యోగాలు చేయటానికి మహిళలు ముందుకొస్తున్నారు. మహిళా సాధికారత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నాం. మహిళలకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం.

- డాక్టర్ కె.సూర్యచంద్రరావు, మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, శ్రీకాకుళం

12న చలో విజయవాడ

శ్రీకాకుళం అర్బన్ : ఉపాధి హామీ అమలు, వ్యవసాయ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి లక్ష్మణరావు, సిర్ల మంగమ్మలు విమర్శించారు. గార మండలం సతివాడలో ఉపాధి హామీ పనిప్రదేశంలో కార్మికులను శుక్రవారం కలిసి మాట్లాడారు. అనంతరం పోస్టర్లను కూలీలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వంద రోజులు పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్‌లు ఇవ్వాలన్నారు. కార్మికులకు పే స్లిప్పులు ఇచ్చి పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి పనుల్లో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నగదు, రెండు ఎకరాల భూమి, ఏడాదికి రూ.12 వేల వేతనం ఇవ్వాలన్నారు. అలాగే మూడు సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.ఆరు లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. దళిత కాలనీలో రెండు ఎకరాల శ్మశాన స్థలం కేటాయించాలన్నారు. ఉపాధి మేట్లకు రూ.ఐదు లక్షలు పారితోషకం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎర్ర అప్పారావు, కళావతి, పి.రామారావు, దాసరి కుమారి, కిర్రి రాములమ్మ పాల్గొన్నారు.

పోస్టర్లను పంపిణీ చేస్తున్న నాయకులు



ఉచిత టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో బిసి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసుగల బిసి, కాపు (తెలగ, బలిజ, ఒంటరి), అగ్రవర్ణాలలోని పేద మహిళలకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి తోడ్పడే ఈ శిక్షణలో పాల్గొనేవారు పూర్తి వివరాల కోసం సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లోను, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణకు బిసి 3113, కాపు 118, అగ్రవర్ణ పేదలకు 173 మందిని ఎంపిక చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం కేటాయించినట్టు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ అంద జేయనున్నట్టు వివరించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కమిషనర్

అక్రమ నిర్మాణాలపై చర్యలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘం పరిధిలోని అక్రమ నిర్మాణాలపై కఠినచర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలక సంఘంలో అనధికార నిర్మాణాలు, తాత్కాలిక ఆక్రమణ బడ్డీల పన్నులు, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీంలో ఉన్న అప్లికేషన్లపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సచివాలయ కార్యదర్శులు సకాలంలో సచివాలయాల విధులకు హాజరు కావడం లేదని అటువంటి వారిని గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

శ్రీకాకుళం అర్బన్: మహిళలపై వేధింపులను అడ్డుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని శ్రామిక మహిళా జిల్లా కో-కన్వీనర్ అల్లు.మహాలక్ష్మి, సిఐటియు నాయకులు ఆర్.ప్రకాశరావు విమర్శించారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గారలో మహిళలపై లైంగిక వేధింపులు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై వేధింపులను అరికట్టేందుకు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేసి జిల్లాకో అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పసిపిల్లలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అందరికీ ఉపాధి కల్పించాలని, గౌరవంగా జీవించే అవకాశాలు కల్పించాలని కోరారు. ఆశా, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్. గీతాబాల, నారాయణమ్మ, ఉదయకుమారి, నాగమణి, రమణమ్మ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న శ్రామిక మహిళా కార్యకర్తలు

మహిళా సాధికారతతోనే సమాజ అభ్యున్నతి

- సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- అరసవల్లి

మహిళా సాధికారతతోనే సమాజం అభ్యున్నతి సాధిస్తుందని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లాలో జరగుతున్న మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం 80 అడుగుల రోడ్‌లో బృందావనం ఫంక్షన్ హాల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రూరల్, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న మహిళ పోలీసులు, పోలీసు సిబ్బందితో ముందుస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళ, మహిళా ఉద్యోగినులకు మహిళా దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. మహిళ సాధికారతకు జిల్లా పోలీసుశాఖ అధిక ప్రాధన్యత ఇస్తున్నామని, మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా వారంరోజుల నుంచి జిల్లాలో పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఒక వ్యక్తి, కుటుంబాన్ని, వ్యవస్థని గౌరవ పదంలో నిలబెట్టేది ఒక మహిళ వలనే సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల భద్రతకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఉమెన్ హెల్ప్ డెస్క్ ప్రతి పోలీసు స్టేషన్‌లో త్వరలో అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక ప్రకారం భవిష్యత్ పునాదిని నిర్మించుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థుల సురక్షిత ప్రయాణం కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ స్కాన్ ద్వారా ఆటో, ఆటో డ్రైవర్లు వ్యక్తిగత వివరాలు తెలుసుకుని ఓ యాప్‌ని వారంరోజుల వ్యవధిలో లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై డయల్ 100, 112, చైల్డ్‌లైన్ 1098, సైబర్ 1930, సైబర్ మిత్ర వంటి టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులో ఉంటాయని అత్యవసర సమయంలో తక్షణమే సంప్రదించాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని, వారు రాజకీయాలు, వ్యాపార, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. అనంతర వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరందరికీ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.వి రమణ, పట్టణ డిఎస్‌పి వివేకానంద, సిఐలు పైడపు నాయడు, ఈశ్వరరావు, నాగరాజు, త్రినేత్రి, ఎస్‌ఐలు హరికృష్ణ, జనార్ధన్, లక్ష్మి, చంద్రకళ, మహిళా పోలీసులు, మహిళా పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

వేదిక ద్వారా సమస్యలు పరిష్కారం

వినతులు స్వీకరిస్తున్న సిజిఆర్ఎఫ్ ఛైర్మన్, సభ్యులు

పొందూరు: సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల వద్దే విద్యుత్‌శాఖకు సంబంధించి విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు తూర్పు తీరప్రాంత కన్సూమర్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ ఫోరమ్ ఛైర్మన్ బి.సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని విద్యుత్ వినియోగదారులు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 నుంచి 2025 వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ద్వారా 1648 సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించగా 1448 సమస్యలు పరిష్కారించబడ్డాయన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 219 సమస్యలపై ఫిర్యాదులు అందగా 90 సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. కేవలం ఈ ఏడాదిలో వచ్చినవాటిలో 129 ఫిర్యాదులు పరిష్కారించాల్సి ఉందన్నారు. ఈ నాలుగేళ్లలో నష్టపరిహారం కోరుతూ ఎపిఇపిడిసిఎల్ సెక్షన్ పరిధిలో 117 సమస్యలతో తమ దృష్టికి దరఖాస్తులు చేసుకోగా వాటిలో 108 సమస్యలు పరిష్కరించి రూ.14,36,950 నష్ట పరిహారం అంది ంచడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కార వేదికలతో పాటు ఐదు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4 ఏళ్లలో 106 అవ గాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఈ పరిష్కార వేదికలో బిల్లింగ్ లోపాలు, విద్యుత్ తీగలు మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, మీటర్లు కాలి పోవడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, మీటర్‌లో లోపాలు, కొత్త విద్యుత్ సర్వీసులు, అదనపు లోడు మంజూరు తదితర 11 సమస్యలు పరిష్కరించబడుతున్నాయని తెలిపారు. ఈ పరిష్కార వేదికలో సిజిఆర్ఎఫ్ సభ్యులు షేక్ బాబర్, సులేఖారాణి, మురళీకృష్ణ, ఇఇ యోగేశ్వరరావు, డిఇఇ రమణమూర్తి, ఎఇ రమణ, వినియోగదారులు పాల్గొన్నారు.

లింగ వివక్షత వీడి సమానత్వం పాటించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మహిళలను గౌరవించడం తరతరాలుగా వస్తున్న భారతీయ సంప్రదాయమని లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి జోన్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి అన్నారు. నగరంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో క్లబ్ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథం నాయుడు అధ్యక్షత వహించారధీ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో పెద్దఎత్తున లింగ వివక్షత కొనసాగుతోందని, స్త్రీ, పురుషులు సమానమే అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. మహిళ గృహిణిగానే శాస్త్ర సాంకేతిక రంగాల్లో , సేవా వైద్య రంగాల్లో దూసుకు పోతున్నారన్నారు. తమ ప్రతిభను చాటుతూ అన్ని రంగాల్లో సమాజంలో ఉన్నత స్థాయిని పొందుతున్నారన్నారు. అధ్యక్షులు జగన్నాథం నాయుడు మాట్లాడుతూ మహిళలపై ఉన్న వివక్షతను తొలగించి మహిళా రక్షణకు ప్రత్యేక చట్టాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వీటిపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలన్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కరణం హారికాప్రసాద్ హాజరై ప్రతిభావంతులైన మహిళలు హారతి, సునీత, నెఫ్రాలజిస్ట్ పి.శరత్ జోత్స్న, ఇందిర, ఇప్పిలి వాణి, ఆశా కిరణ్ తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు డాక్టర్ చింతాడ కృష్ణ మోహన్, మణిశర్మ, తర్లాడ అప్పలనాయుడు, ఉషారాణి, జ్యోతిర్మయి, డాక్టర్ హారిక, శాసపు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సత్కారాన్ని అందుకున్న మహిళలు

రాజీవ్ స్వగృహ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రంలో 2007లో రాజీవ్ స్వగృహ గృహనిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం శాసన సభలో ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ పథకం ద్వారా పేదలకు గృహ నిర్మాణాలు చేపడతామని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకుల నుంచి వేయి కోట్లు రుణంతో పాటు లబ్ధిదారుల నుంచి సుమారు రూ.455 కోట్లు డబ్బులను కట్టించుకోవడం జరిగిందని సభ దృష్టికి తీసుకు వచ్చారు. రాష్ట్రంలో సుమారు రూ.8, 504 కోట్లతో 32 రాజీవ్ స్వగృహ ప్రాజెక్టులు చేపట్టడానికి చర్యలు చేపట్టి నేటికి 18 ఏళ్లు కావస్తున్నప్పటికీ ఎటువంటి పురోగతి లేదని, దీనిపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి సరైన వివరణ ఇచ్చి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

రూ.8 కోట్లతో రహదారుల నిర్మాణం

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలోని బూర్జ మండలంలో రహదారుల నిర్మాణానికి రూ.8 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ పథకంలో మంజూరైన ఈ నిధులతో మూడు తారురోడ్లు, నాలుగు సిసి రహదారులు నిర్మాణం జరగనున్నాయని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణాలు జరిపించడానికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సిఎం చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్, రోడ్లు భవనాల శాఖామంత్రి బిసి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పారిశుధ్య వాహనాలు పరిశీలన

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరపాలక సంస్థకు చెందిన పారిశుధ్య వాహనాలు మరమ్మతులకు గురవ్వడంతో వాటిని విశాఖపట్నంలో మరమ్మతులు చేస్తున్న వర్క్‌షాప్ వద్దకు ప్రజారోగ్య అధికారి డా. పి సుదీర్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి.సృజన వెళ్లి వాహనాలు పరిశీలించారు. పారిశుధ్య పనులకు అంతరాయం లేకుండా వాహనాల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు.

ఇంటర్ విద్యార్థి డిబార్

ప్రజాశక్తి- పొందూరు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణితం పరీక్షలో ఒక విద్యార్థి డిబార్ అయ్యాడు. చీటీలు చూసి పరీక్ష రాస్తుండగా పట్టుబడ్డాడు. ఇక్కడ కళాశాలలో 338 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 324 మంది పరీక్షలు రాశారు. 14 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని డిపార్టుమెంట్ ఛీఫ్ ఇంద్రాని తెలిపారు.

మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో నిర్వహించనున్న పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు సమకూర్చాలని ఎపి స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చందనరావు, జిల్లా అధ్యక్షులు సప్పటి మల్లేసు కోరారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్యను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఇటీవల విద్యాశాఖ విడుదల చేసిన సబ్జెక్టు సీనియారిటీ జాబితాల్లో ఉన్న తప్పులను సవరించాలని కోరారు. అనారోగ్యం, వయోభారంతో బాధ పడుతున్న ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు స్పాట్ వాల్యూయేషన్ విధుల నుంచి మినహాయించాలని కోరారు. జిల్లాలో అన్ని యూనియన్లతో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చించాలని కోరారు. డిఇఒను కలిసిన వారిలో తమ్మినేని శ్రీరంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులకు ఉద్యమిద్దాం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మహిళా హక్కులకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఐద్వా జిల్లా నాయకులు బమ్మిడి సుగుణవతి అన్నారు. మండలంలోని నగరంపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్.ధనలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు నెలల పసికందు నుంచి 80 ఏళ్ల వరకు మానవ మృగాలు అత్యాచారాలు చేస్తుంటే, పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మనువాదం పేరుతో మహిళలను మరింత దిగజార్చే చర్యలను పాలకులే బలపరచడం దారుణమని అన్నారు. శ్రామిక మహిళా సంఘం నాయకులు ఎస్.ధనలక్ష్మి మాట్లాడుతూ ఒకే రకమైన శారీరక శ్రమకు ఒకే రకమైన వేతనం లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న శ్రామిక మహిళలకు రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని అన్నారు. ఐద్వా నాయకులు బి.లక్ష్మి, రైతు సంఘం మహిళా విభాగం నాయకులు టి.లక్ష్మి, కౌలు రైతు సంఘం నాయకులు ఈశ్వరమ్మ, డి.కాంతమ్మ, పి.మనీష, పి. గున్నమ్మ, బి.పద్మావతి, ఎస్.రజని, టి. నిర్మల, ఎస్.జయమ్మ, టి.శోయదమ్మ పాల్గొన్నారు.

నందిగాం : మహిళలను గౌరవించి మహిళా సాధికార సాధిద్దామని వామపక్ష నాయకులు పి.సాంబమూర్తి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడీలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, సుమతి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: మహిళలపై లైంగిక వేధింపులు, హింస, లింగ వివక్షత లేని సమాజం కోసం పోరాడుదామని సిఐటియు, యుటిఎఫ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, అంగన్వాడీ సంఘం నాయకులు బి.రవణమ్మ, జి.భాగ్యం, డి.ఆదిలక్ష్మి, ఎస్.ఉమాబాయి, బి.మల్లేశ్వరి, కె.లత, ఐద్వా నాయకులు తుంగాన యశోదమ్మ, బొడ్డేపల్లి మల్లయ్య, కొల్లి యల్లయ్య సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, పద్మావతి, రేణుక అమిత, స్వప్నరాణి, చంద్రవదన, బర్న నాయక్, దేవకి, వాణీలు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తనూజ, పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీప్రకాష్, బెందాళం వెంకటేశ్వరరావు, తెప్పల రవి, లమ్మత మురళీధర్ పాల్గొన్నారు.

టెక్కలి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులకు ప్రిన్సిపల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ సన్మానించారు. కార్యక్రమంలో సత్యసాయి నిత్యాన్న పూర్ణ భోజన పథకం నిర్వాహకులు విశ్రాంత ఉపాధ్యాయిని బలివాడ అన్నపూర్ణాదేవి, డాక్టర్ వైవిసిహెచ్ లీలాపద్మజ, రూన్సీరాణి, కవిత, తేజోవతి, సుహరిక, గోరుభారతి, చెంచులక్ష్మి, నాగమణి, అప్పమ్మలను కూడా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ వి.లూక్‌పాల్ పాల్గొన్నారు.

పలాస : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అందుకు మహిళలు ముందుకు రావాలని మదర్ థెరీసా పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని అన్నారు. పలాస మదర్ థెరీసా పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రసాదరావు, ఉపాధ్యాయులు జోగారావు, కూర్మారావు, చిరంజీవి, శిరీష, ప్రవంతి, యశోద, సావిత్రి, రేవతి, బేబీ పాల్గొన్నారు.

మహిళల ఆత్మ గౌరవానికి ప్రాధాన్యతివ్వాలి

శ్రీకాకుళం అర్బన్: మహిళల ఆత్మగౌరవాన్ని ఎల్లప్పుడూ కాపాడడం ద్వారా దేశ ఔన్నత్యంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని డా.బిఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. కెఆర్ రజని పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో శ్రీకాకుళం ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూషతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. దేశ జనాభాలో సగ భాగంగా మహిళలు

వజ్రపుకొత్తూరు : మాట్లాడుతున్న సుగుణవతి

ఉన్నారని, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, డాక్టర్ వై.పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో

నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్య, వైద్యం, భవిష్యత్, ప్రణాళిక అన్న అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు శక్తి అధ్యక్షురాలు పైడి రజని అధ్యక్షత వహించారు. జిల్లాలో వివిధ రంగాల్లో అభివృద్ధిని సాధించడంతో పాటు సేవలందిస్తున్న మహిళలను శక్తి ఎంపవరింగ్ ఉమెన్ సంస్థ, ప్రగతి మహిళా మండలి, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా సత్కరించారు. జిల్లా ప్రణాళికా అధికారి వివిఎన్ఎస్ లక్ష్మి ప్రసన్న, జిల్లా బిసి సంక్షేమాధికారిణి అనూరాధ, వికలాంగుల శాఖ ఎడి కె.కవిత, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డమ్మ పాల్గొని పలువురిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య చంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శంకర నారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్, ఎపిడబ్ల్యుజెఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు గంగాధర్, అమృతకుమారి, శిరీష, కోట సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇరాక్‌లో ఆర్.బెలగాం వాసి మృతి

భుజంగరావు (ఫైల్)

కవిటి: పొట్టకూటి కోసం ఇరాక్‌కి వలస కూలీగా వెళ్లిన కవిటి మండలం ఆర్.బెలగాం వాసి అక్కడ పనిచేస్తుండగా కంపెనీలో గ్యాస్ లీకై అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందారు. గాయపడిన వ్యక్తిని తోటి కూలీలు వెంటనే స్పందించి సపర్యలు చేసినా మృత్యువు నుంచి అతన్ని కాపాడలేకపోయారు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరై విలపిస్తూ శోకసంద్రంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని ఆర్.బెలగాంకు చెందిన తిప్పన భుజంగరావు (43) నాలుగేళ్ల క్రితం బతుకుతెరువు కోసం ఇరాక్‌లోని బాసర ఏరియాలో వున్న కెప్ట్ కంపెనీకి వలస కూలీగా వెళ్లాడు. గురువారం రాత్రి కంపెనీలో ఒక్కసారిగా గ్యాస్ లీకవ్వడంతో దాన్ని నియంత్రించేందుకు భుజంగరావు వెళ్లారు. అయితే గ్యాస్ తాకిడికి ఆయన అక్కడికక్కడే స్పృహ కోల్పోయేసరికి తోటి కూలీలు సపర్యలు చేశారు. కానీ, అప్పటికే ఆయన మృతి చెందాడు. వెంటనే ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. భుజంగరావుకు భార్య జయ, దీక్ష, రిషి పిల్లలు ఉన్నారు. భుజంగరావు మృతితో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ స్పందించి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చి ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

జవానుకు అంత్యక్రియలు

అంత్యక్రియల్లో పాల్గొన్న ఆర్మీ అధికారులు

వజ్రపుకొత్తూరు: జమ్మూ కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద ఈ నెల 4న మృతి చెందిన ఆర్మీ జవాన్ బచ్చల తిరుపతి రావు (27) మృతదేహం గురువారం స్వగ్రామం అమలపాడుకు చేరుకుంది. జమ్మూకాశ్మీర్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నాకి రాత్రి చేరుకోగా అక్కడ కళ్యాణి మిలటరీ ఆస్పత్రిలో ఉంచారు. అనంతరం గురువారం ఉదయం త్రివిధ దళాలకు చెందిన సైనికులంతా కలిసి నివాళ్లర్పించి అనంతరం అంత్యక్రియల కోసం మృతదేహాన్ని స్వగ్రామం అమలపాడుకు తరలించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి అమలపాడు శ్మశాన వాటికలో ఆర్మీ అధికార లాంఛనాలతో తిరుపతిరావు అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి వెంకటరావు బిఎస్ఎఫ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తల్లి కామేశ్వరి కొన్నేళ్ల క్రితమే మృతి చెందింది. ముందుగా ఆర్మీ అధికారులు, సైనికులు కలిసి త్రివర్ణ పతాకాన్ని తిరుపతిరావు భౌతికకాయంపై ఉంచి పుష్పగుచ్ఛాలతో నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళానికి చెందిన ఎఆర్ పోలీసు సిబ్బంది గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గాడ్ హానర్ గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తిరుపతిరావు మృతదేహానికి సోదరుడు బచ్చల గోవింద తలకొరివి పెట్టారు. దీంతో అమలపాడు శోకసంద్రమైంది. మృత దేహం వద్ద ఎన్‌సిసి, ఎఆర్ పోలీసులు, ఎస్ఐ నూక అప్పలనాయుడు పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలిఘటించారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

వజ్రపుకొత్తూరు: మండలంలోని సుంకరజగన్నాథపురం విజయ కనక దుర్గమ్మ తల్లి ఆయలంలో గురువారం అర్ధరాత్రిలో చోరీ జరిగింది. దొంగలు ఆలయం తాళాలు పగలుగొట్టి వెండి, బంగారం నగలను ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం దాసురాలమ్మ గాడి హైమావతి ఆలయం వద్దకు వచ్చి చూడగానే తాళం పగలుగొట్టి చోరీ జరిగినట్టు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు. అంతా వచ్చి చూసే సరికి దొంగలు వచ్చి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. చోరీలో రెండు కిలోల బరువు కలిగిన వెండి పళ్లెం, అమ్మవారి విగ్రహం, కిరీటం, బల్లెం, గ్లాసు, అలాగే రెండు తులాల బంగారం శతమానాలు, ముక్కు పుడకలు, కాసులు దొంగలు ఎత్తుకెళ్లినట్లు దాసురాలమ్మ పోలీసులకు తెలిపారు. పూండి-నౌపడ ప్రధాన ఆర్‌అండ్‌బి రహదారికి అనుకుని ఉన్న ఆలయం కావడంతో దొంగలు రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆమదాలవలస: హలో ఆమదాలవలస చలో పిఠాపురం పోస్టర్‌ను జనసేన జిల్లా పార్లమెంటరీ సమన్వయకర్త సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన రావు కలిసి ఆవిష్కరించారు. శుక్రవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పిఠాపురంలో ఈనెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం హలో ఆమదాల వలస చలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్క రించారు. జిల్లా జనసేన ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎంపిటిసి అంపిలి విక్రమ్, పైడి నరేష్, పొన్నాడ బాలకృష్ణ, మజ్జి రాంబాబు, వాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా టెక్ ఫెస్ట్ ప్రారంభం

టెక్‌ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న వైస్ ఛాన్సలర్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయంలో జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆచార్య విజయ కుమార్ స్టాల్స్‌ని ప్రారంభించగా టెక్నివర్స్ మార్చి 7 నుంచి 9 వరకు మూడు రోజులు జరగనుంది. ఈ టెక్నివర్స్‌లో ఐఐటి గౌహతి, ఐఐటి తిరుపతి, ఐఐటి హైదరాబాద్, ఐఐటి మద్రాస్, ఐఐటి జోధ్పూర్, ఐఐటి భువనేశ్వర్, ఇస్రో నుంచి ఎన్ఐటి నాగపూర్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు ఎఐ, సెన్సార్, హైడ్రాలజీ, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హై టెంపరేచర్ అల్లాయ్స్. విఎల్ఎస్ఐ, పవర్ ఎలక్ట్రానిక్స్‌పై ఉపన్యాసం ఇవ్వనున్నారు. ఈ టెక్నివర్స్‌లో డిపార్టుమెంటల్ వర్క్‌షాప్స్, టెక్నికల్ క్విజ్, రోబోటిక్స్, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ తదితర 30 పైబడి ఈవెంట్స్ ఉన్నాయి. ఈ టెక్నివర్స్‌కి కన్వీనర్‌గా గేదెల రవి, కో-కన్వీనర్‌గా సిహెచ్ తేజ కిరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో డైరక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామకృష్ణ, డీన్ అకడమిక్స్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సిహెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె.మోహనరావు, డిపార్టుమెంట్ హెచ్ఒడిలు, ఉపాధ్యాయులు, సహా ద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య సంరక్షణకే ప్రాధాన్యం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పిల్లల ఆరోగ్య సంరక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. గార ప్రాజెక్టు పరిధిలోని బూరవెల్లి అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ-స్కూల్ పిల్లలతో సరదాగా ముచ్చటించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కేంద్రంలోని పోషణ కేంద్రం స్థితిని క్షుణ్ణంగా సమీక్షించి, మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ నీటిని స్వయంగా తాగి పరిశీలించి నాణ్యతను నిర్ధారించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార లోపం నివారణ తదితర అంశాలపై అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈయన వెంట ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ ఉన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కనీస వేతనం అమలు చేయాలి

పొందూరు: ఆశ వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు, ఎపి ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు మన్నే మణికుమారిలు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పొందూరులో అంబేద్కర్ జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, పసి పిల్లలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అందరికీ ఉపాధి కల్పించాలని, గౌరవంగా జీవించే అవకాశాలు కల్పించాలని కోరారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక

నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు

కమిటీలు అన్ని స్థాయిల్లోనూ ఏర్పాటు చేయాలని, లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఆశ, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ధరలను అదుపు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.రామలక్ష్మి, సి.హెచ్. రాధమ్మ, లక్ష్మీరత్నం, అనురాధ, అరుణ, సింహాచలం, తమ్మినేని సావిత్రి, రజని, సీత తదితరులు పాల్గొన్నారు.

రఘు, బివిఆర్ఎస్ఐటిలదే గోకార్టింగ్ ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఈ నెల 4 నుంచి 7 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి గోకార్టింగ్ సీజన్-2 పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచిపెట్రోల్ విభాగంలో రఘు ఇంజినీరింగ్ కళాశాల విశాఖపట్నం ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవశం చేసుకున్నారు. ఎలక్ట్రికల్ విభాగంలో బివిఆర్ఎస్ఐటి ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్ మహిళా విద్యార్థులు ఛాంపియన్ షిప్పు సాధించారు. తమిళనాడు సిమాట్స్ ఇంజినీరింగ్ కళాశాల పెట్రోల్ విభాగంలో రెండో స్థానం పొందగా, ఎలక్ట్రికల్ విభాగంలో ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ స్థానాన్ని సాధించారు. తెలంగాణా, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల నుంచి 16 గోకార్టింగ్ బృందాలు పాల్గొనగా, ప్రతీ టీం ఏదో ఒక అంశంలో ప్రత్యేకతను చాటుకొని ప్రశంశాపత్రాన్ని, చాపియన్ షిప్ ట్రోఫీని చేజిక్కించుకున్నారు. మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ డాక్టర్ డి. సంజీవరావు, టెక్కలి పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్ విజయ్కుమార్లు శుక్రవారం నిర్వహించిన పోటీలనుజెండా ఊపి ప్రారంభించగా, సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, హైదరాబాద్ హెరిండై కంపెనీ ప్రాజెక్ట్మేనేజర్ విక్రమ్ గౌరవ అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు, గోకార్టింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు కో-కన్వీనర్లు డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, ఇసిఇ హెచ్ఐడి డాక్టర్ వి.అశోక్‌కుమార్, సిఎస్ఇ హెచ్‌డి డాక్టర్ వై.రమేష్, డీన్లు, హెచ్‌డిలు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్ దొంతి కురిటి, విద్యార్థి కన్వీనర్లు పి.ఉదయ్‌కుమార్, బి. సాయి సాకేత్లు పాల్గొన్నారు.

పరీక్ష కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 42 మంది విద్యార్థులకు మండల టిడిపి మాజీ అధ్యక్షులు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి 42 మందికి పరీక్ష కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఒక్కొక్క విద్యార్థికీ ఒక అట్ట, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేళ్లు, మెన్నర్లను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. గణపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ చినబాబు, వైస్ చైర్మన్ స్వప్న, ఆశాలత, ఈశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కంపోస్టు తయారీపై అవగాహన

ప్రజాశక్తి- సోంపేట

సోంపేటలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. డిపిఆర్‌సి మోహిద్దీన్ ఖాన్, ఎఫ్‌టిసి కన్నబాబు, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం ఇఒపిఆర్‌డిలు, కార్యదర్శులు పాల్గొన్నారుర. సోంపేట ఎఒ శాంత కుమారి మాట్లాడుతూ చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ మెరుగుపరచడం ద్వారా పంచాయతీల ఆదాయాలను పెంచుకోవచ్చని అన్నారు. ప్రజల నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి కేంద్రాల్లో వర్మికంపోస్టు తయారీకి వినియోగించాలన్నారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు, కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న కుర్చీలు

అందని సచివాలయ సేవలు

ఇచ్ఛాపురం: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామ సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వివిధ సర్వేలు పేరుతో సిబ్బందికి బాధ్యతలు అప్పగించడంతో ప్రజలు సర్వేలు చేసేందుకు ఇంటింటికీ వెళ్తున్నారు. దీంతో సిబ్బంది వెళ్లిపోవడంతో సచివాలయాలను మూసి వేయాల్సి వస్తోంది. వివిధ సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, వివిధ ధ్రువపత్రాలకు సచివాలయాలకు వచ్చే ప్రజలకు నిరాశే మిగులుతుంది. అధికార యంత్రాంగం చొరవ తీసుకుని ప్రజలకు అందే సేవలు లోపించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సందడిగా జామి ఎల్లమ్మ జాతర

కవిటి: మండలంలోని కవిటి, బైరెడ్లపుట్టుగ, కుసుంపురం గ్రామాల్లో శుక్రవారం జామి ఎల్లమ్మ జాతర సందడిగా సాగింది. ఈ జాతరలో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.. జాతరలో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు యాత్రికులను అలరించాయి.